# ప్రతి అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలి

## మేయర్ స్రవంతి జయవర్ధన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పురమందిరంలో ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువకేంద్రం అధ్వర్యంలో బుధవారం జరిగిన యువ ఉత్సవ్ 2024-25 కార్యక్రమంలో నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాల ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. నెహ్రూ యువకేంద్రం వారు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే కాకుండా యువతని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ద్వారా ప్రొత్సాహాలు అందేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కావున నేటి యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోని ముందడుగు వేయాలని పేర్కొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 09 జనవరి 2025 | పేజీలు 8


రూ.1.20 కోట్ల నిధులతో

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




కుష్టు రహిత జిల్లాగా చేసేందుకు


## కృషి చేయాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆనంద్





కన్నుల పండుగగా

## పోలేరమ్మ జాతర




పార్టీ బలోపేతంపై

## జగన్ దృష్టి



వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం

తాడేపల్లి మాజీ సీఎం జగన్ రెడ్డి నివాసం వద్ద రామ్ కుమార్ రెడ్డితో సైదాపురం మండల నాయకులు, కార్యకర్తలు భేటీ అయ్యారు.


లోపల పేజీలో


ఆక్యుపెన్సీ పత్రం పరిశీలించాకే

## ఇతర అనుమతులు ఇవ్వండి




కమిషనర్ సూర్యతేజ


లోపల పేజీలో


# వీపీఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 140 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ
- ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- దివ్యాంగుల కళ్ళల్లో సంతోషం
- తమను ఎవరూ పట్టించుకోకున్నా.. వీపీఆర్ అక్కును చేర్చుకున్నారని భావోద్వేగం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ప్రజాసేవే ధ్యేయంగా జిల్లాలో ఫౌండేషన్ తరపున అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో దివ్యాంగులు పడుతున్న అవస్థలకు పరిష్కారంగా ట్రై సైకిల్స్ పంపిణీ ప్రారంభించినట్లు వివరించారు. బుధవారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరులో విభిన్న ప్రతిభావంతులకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరితో సమానంగా విభిన్న ప్రతిభావంతులు జీవితంలో ఎదిగేందుకు వారికి మొబిలిటీ అతి ముఖ్యమన్నారు. అప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేయడం సంతోషకరమన్నారు. ఈ ఎలక్ట్రిక్ సైకిళ్ల ద్వారా 20 నుండి 25 కిమీ వరకు వెళ్లగలిగే సౌలభ్యం ఉన్నందున, వారి జీవనోపాధికి ఊతమిస్తాయన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ సమాజ అవసరాలకనుగుణంగా విస్తృతమైన సేవలు అందిస్తున్నారని, వారికి జిల్లా యంత్రాంగం సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ సీఆర్‌సీ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయిలో సేవలందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన, మానవాభివృద్ధిలో విభిన్న కోణాలుంటాయని, వాటినన్నంటిని స్పృశిస్తూ సేవలందిస్తున్న వీపీఆర్ ఫౌండేషన్ గొప్పదని కొనియాడారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే పరమార్థంగా 10 సంవత్సరాల క్రితం వీపీఆర్ ఫౌండేషన్ను స్థాపించడం జరిగిందన్నారు. అప్పటి నుండి సమాజంలోని పేద వర్గాలకు వివిధ స్థాయిల్లో విద్య, మంచినీటి వసతి తదితర సేవలందిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 150కి పైగా ఆర్‌ఓ ప్లాంట్లను నిర్మించామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్




-మిగతా 2లో

# పార్టీ బలోపేతంపై జగన్ దృష్టి

## వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి సైదాపురం మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు సైదాపురం మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ అబ్బిరాజు మండల ఇదితర నాయకులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి తాడేపల్లి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నివాసంలో సైదాపురం మండల నాయకులు కార్యకర్తలు సైదాపురం మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కొరకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పిలుపునివ్వగా బుధవారం వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి రామ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయి నుండి మండల మండల స్థాయి నాయకుల వరకు బుధవారం తాడేపల్లి మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నివాసం వద్ద రామ్ కుమార్ రెడ్డితో సైదాపురం మండల నాయకులు కార్యకర్తలు భేటీ అయ్యారు. అయితే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు వైసిపి కార్యకర్తలు నాయకులు మీరు అందరు కూడా నిస్వార్ధంగా వైసిపి పార్టీకి పంచేశారు నాకు గుర్తు ఉంది. మీ ఆశీస్సులు ఎప్పటిలాగే ఉంటే ప్రజాదారణతో మళ్లీ మనకి మంచి రోజులు వస్తాయి అని వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అయితే నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో సైదాపురం మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ ను పరిచయం చేస్తూ సైదాపురం మండలంలో మా తండ్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డికి మన్నారపు సిద్దయ్య నుండి సైదాపురం మండలంలో కుడి భుజంగా పని చేశారని, ఇప్పుడు వారి కుమారుడైన మన్నారపు రవికుమార్ సైదాపురం మండలంలో నాకు కుడి భుజంగా నిలిచారని మన పార్టీకి మన్నారపు రవికుమార్ విశ్వాసపాత్రుడని పార్టీకి అందిస్తున్న సేవలను మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేయడంతో సైదాపురం మండల కన్వీనర్ మన్నారుపు రవి కుమార్‌ను ఆయన అభినందించారు. అంతేకాకుండా వైసిపి కార్యకర్తలు నాయకులును టిడిపి నాయకులు అతి దారుణంగా కేసులు పెట్టి బెదిరిస్తున్నారని మండలస్థాయిలో జరిగే విషయాలను తెలియజేశారు. వాటన్నింటికీ భయపడకుండా కార్యకర్తలకు మా నియోజకవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నివేళలా అందుబాటులో ఉండి కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నారని నాయకులు, కార్యకర్తలు తెలిపారు. దీంతో సైదాపురం మండల నాయకులను, కార్యకర్తలను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అభినందించారు.

## కుష్టు రహిత జిల్లాగా చేసేందుకు కృషి చేయాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాను కుష్టు రహిత జిల్లాగా చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను అదేశించారు. నెల్లూరు కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ఎల్‌సీడీసీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం పోస్టర్, పాంప్లేట్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజులపాటు ఇంటింటా సర్వే చేయాలని, ప్రజలలో శాస్త్రీయ మైన అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సర్వే చేపట్టే ముందే టీములకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని, వ్యాధిగ్రస్తులతో పనిచేసే స్వచ్ఛంద సంస్థలను సహాయం తీసుకుని వారిని భాగస్వాములు చేయాలని సూచించారు. ఎస్టీ కాలనీలో పూర్తి స్థాయిలో సర్వే చేయాలన్నారు. సర్వే చేసేటప్పుడు ప్రతి వ్యక్తిని పరిశీలించాలని అన్నారు. సాధారణ స్థితి కంటే ఎక్కువ కేసులు నమోదవుతున్న చోట ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సర్వే గురించి గ్రామ పంచాయితీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వి.సుజాత, అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్ వలీ, జెడ్పీ సీఈఓ విద్యారమ, మెప్మా పీడీ రాధమ్మ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుశీల, ఆశా కో-ఆర్డినేటర్ మంజులమ్మ, డిప్యూటీ డీఈఓ లక్ష్మిప్రసన్న, డెమో అధికారి కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్, బీవీ నగర్‌లో 1 కోటి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ సూర్యతేజ, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. జనవరి నెలాఖరుకల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రధాన రహదారులను గుంతలు లేని రోడ్లుగా ఉండాలని పనిచేస్తున్నాం అని తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పూర్తి సహాయసహకారాలు అందిస్తున్న కమీషనర్ సూర్యతేజకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న చోట రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారితో కలసి మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కంటే సాయి బాబా, స్థానిక కార్పొరేటర్ మూలే విజయ భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు యోగానందం, కోటి రెడ్డి, యానాది రెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బరాజు, ప్రభాకర్ రెడ్డి, నరసింహులు, సురేంద్ర, శ్రీనివాసలురెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజేంద్ర, సాంబశివరావు, వెంకటేశ్వర్లు రెడ్డి, మురళి, బాబ్జి, వెంకటేశ్వర్లు, పరంధామయ్య, మునిలక్ష్మీ, శ్రీదేవి, కోమల, స్వప్న, బీజేపీ నాయకులు యరబోలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

*(మొదటి పేజీ తరువాయి)*








నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ మంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించామని, అందుకే మొదటగా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించామన్నారు. మొత్తం 140 మంది లబ్ధిదారులకు ట్రై సైకిళ్లు అందిస్తున్నామన్నారు. ఇదేవిధంగా జిల్లాలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు త్వరలోనే అందిస్తామన్నారు. కేవలం ట్రై సైకిళ్లు అందజేయడమే కాకుండా వాటికి అవసరమైన మరమ్మత్తులు చేసేందుకు సైతం ప్రత్యేక వ్యవస్థను నియమిస్తున్నామన్నారు. ఇటువంటి సేవలే జీవితంలో గుర్తుండి పోతాయని, సేవా రాజకీయాలంటేనే తనకు మక్కువన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందిస్తామన్నారు. అడిగిన వెంటనే 35 ఆర్ఓ ప్లాంట్లను మంజూరు చేసిన వీపీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాల పేద ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. వేల కోట్ల ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ సహాయం చేసే గుణం కొందరికే ఉంటుందని, అటువంటి మంచి మనసు గల వ్యక్తి పార్లమెంట్ సభ్యులుగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. మంచి నాయకులను ఎన్నుకుంటేనే మంచి పాలన అందిస్తారని, అందుకు అసలైన తార్కాణం ఎంపీ అని అన్నారు. 140 మంది లబ్ధిదారులకు 140 ట్రై సైకిళ్ళుతో పాటు అప్పటికప్పుడు ఎవరైనా వస్తే వెంటనే అందజేయుటకు అదనంగా మరో 10 శాతం తెప్పించిన గొప్ప మనసు వేమిరెడ్డి వారిదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయ రామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచలబాబు యాదవ్, స్థానిక నాయకులు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కన్నుల పండుగగా పోలేరమ్మ జాతర



**అల్లూరు, మేజర్‌న్యూస్ :** అల్లూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మంగళవారం రాత్రి కన్నుల పండువగా సాగింది. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ టీడీపీ నేత కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. అల్లూరు గ్రామ దేవత ఎంతో మహిమ గల తల్లి, శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం, మహద్భాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రజలందరిపై, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని అమ్మను వేడుకున్నానన్నారు. ఎటువంటి అరిష్టాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అత్యంత మహిమగల శ్రీ పోలేరమ్మ తల్లిని మనసారా ప్రార్థించానని తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానన్నారు. అల్లూరు అల్లుడిగా అల్లూరు ప్రజలు చూపుతున్న అభిమానం ఎనలేనిదని తెలిపారు.



# నాయకులు, కార్యకర్తల కష్టమే ఈ స్థాయికి చేర్చింది : ఎంపీ వేమిరెడ్డి

- ఉదయగిరిలో కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశం
- ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని హామీ
- ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల కష్టమే 2024 ఎన్నికల్లో తమను గెలిపించిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మా గెలుపును వారి భుజాలపై మోసి విజయతీరాలకు చేర్చారని గుర్తు చేశారు. బుధవారం ఉదయగిరి నియోజకవర్గ



వ్యాప్తంగా ఉన్న మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో వింజమూరు సమీపంలోని ఎస్వీ కల్యాణ మండపం ఆత్మీయ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఎనిమిది మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. జై విపిఆర్, జై కాకర్ల నినాదాలతో దద్దరిల్లింది. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. భారీ గజమాలలతో ఘన సత్కారం చేశారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎంపీగా, కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా ఉన్నామంటే కారణం నాయకులు, కార్యకర్తలేనని, వారి శ్రమ వృథా కాలేదన్నారు. ఎంపీగా టికెట్ ఇచ్చి తనను ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అవకాశం ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రచారానికి వారం రోజులు మాత్రమే వచ్చామని, కానీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 45రోజులు రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడ్డారన్నారు. మా గెలుపు కోసం వీధుల్లో తిరిగారని, ఓట్ల కోసం ప్రతి గడప తొక్కారని గుర్తు చేశారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ గెలుపును భుజాన వేసుకుని కలిసికట్టుగా పనిచేశారని కొనియాడారు. ఎంపీ సెగ్మెంట్లో తనకు 7 లక్షల 66 వేల మంది ప్రజలు ఓట్లు వేస్తే.. ఒక్క ఉదయగిరి నియోజకవర్గం నుంచే 98 వేల ఓట్లు వచ్చాయని చెప్పారు. ఎంపీ అనే పదవికి సరైన గుర్తింపు, గౌరవం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందన్నారు. నెల్లూరు జిల్లా చరిత్రలోనే ఎప్పుడూ లేనివిధంగా 96 వేల కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన సీఎం చంద్రబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు. రిఫైనరీపై సీఎం చంద్రబాబు తనను ఎంతో ప్రోత్సహించారని, అందుకు చాలా గర్వంగా ఉందన్నారు. బీపీసీఎల్ ఏర్పాటుతో జిల్లాలో పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా చాలా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. తాను పోటీ చేసింది. ఎంపీ అన్న రెండు అక్షరాల కోసం కాదని, నెల్లూరు ప్రాంతం అభివృద్ధి కోసమన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయడమే తమ ముందు ఉన్న లక్ష్యమని, ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్, ఎంపీగా తాను ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరతామన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. తామిద్దరికి కష్టం విలువ తెలుసని, ఉదయగిరి నియోజకవర్గం పై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులమన్నారు. నాయకులు, కార్యకర్తలు లేనిదే ఎంపీగా వేమిరెడ్డి, ఎమ్మెల్యేగా తాను గెలవలేమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలు సాధారణమైనవి కాదని, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఎన్నికలు నిర్వహించామన్నారు. అన్నింటినీ ఎదుర్కోగలిగామంటే అది నాయకుల కష్టమన్నారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరినీ, పోలింగ్ ఏజెంట్లను ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీగా వేమిరెడ్డి ఉండటం తమకు ఎంతో మద్దతు ఉంటుందని చెప్పారు. ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేసే ఏకైక వ్యక్తి ఆయనని కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో నారా చంద్రబాబు నాయుడుగారి సహకారంతో అనేక అభివృద్ధి కార్యకర్తలు అమలు చేస్తున్నామన్నారు.

వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ప్రజలను రాక్షస పాలన నుండి కాపాడిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మూడు పార్టీల నాయకులతో కలిసి ఎంపీ వేమిరెడ్డి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఇంత గొప్ప ఆలోచన చేసిన వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి జత కట్టిందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. రాష్ట్రానికి రాజధాని లేని కాలం నుంచి ఒక ప్రపంచ స్థాయి నగరాన్ని తీర్చిదిద్దే వరకు ఎదిగామన్నారు. ఎంపీ వేమిరెడ్డి జిల్లాలో ఉండటం మన అదృష్టమని, అలాంటి వ్యక్తి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేసేలా అందరం కృషి చేస్తామన్నారు. ఫౌండేషన్ ద్వారా వందలాది మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించడం రాష్ట్రంలోనే తొలిసారని చెప్పారు. ఎంపీ చొరవతో బీపీసీఎల్ కంపెనీ జిల్లాకు వచ్చిందని, దీని ద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. మంచి నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బ్రతికి ప్రజల అవసరాలు తీరుతాయని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రాకముందు నుండే విపిఆర్ ప్రజాసేవలో ఉన్నారని, సొంత నిధులతో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేశారన్నారు. దివ్యాంగుల కోసం 140 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేయడమే కాకుండా మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం ఆయనకే సాధ్యమన్నారు.

మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి జిల్లాలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని, గెలిపించిన నాయకులను వదిలేసిన వారు ఉన్నారే గాని, వాళ్లతో ఒక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన ఘనత ఎంపీ వేమిరెడ్డిదేనన్నారు. దేశ చరిత్రలో ఇదో కొత్త సంస్కారం. ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల రాజకీయ నాయకులు కాదని, ప్రజా సేవకులు అని కొనియాడారు. రాష్ట్రంలో అనేకమంది ధనవంతులు ఉన్నారని, ఉన్న ధనాన్ని ప్రజలకు పంచే గుణం ఉన్న వ్యక్తి వేమిరెడ్డి అని అన్నారు. నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం ఆయనని, వాటర్ ప్లాంట్ల ద్వారా ఉదయగిరి దాహం తీర్చిన వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి అన్నారు. జిల్లాలో ఏసీ సుబ్బారెడ్డిని, మాగుంట సుబ్బరామిరెడ్డిని కలగలిపితే ఎంపీ వేమిరెడ్డి అని అన్నారు. జిల్లాల్లో 10కి 10 సీట్లు టీడీపీ కైవసం చేసుకుందంటే అందుకు ఆయనే కారణమన్నారు. వైఎస్ జగన్ చేసిన అతిపెద్ద తప్పు వేమిరెడ్డిని వదులుకోవడమేనన్నారు.

మాజీ ఎమ్మెల్యే కంబం విజయరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే సురేష్ ఈ వెనుకబడిన నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతారని ఆయన చెప్పారు. 30-40 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నామని, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా పాలన సాగించాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి కడిగిన ముత్యం లాంటివారని చెప్పారు. నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చేలా ఎంపీ, ఎమ్మెల్యే పనిచేస్తున్నారని వివరించారు. వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులోనూ నాయకుల అనుబంధం ఇలాగే కొనసాగాలని, అందరం కలిసికట్టుగా పనిచేస్తే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఎంపీ వేమిరెడ్డి కృషి చేస్తున్నారని, సీఎం చంద్రబాబు ఆశీసులతో రాష్ట్రం అన్ని విధాలా ముందుకు సాగుతుందన్నారు. అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ మాట్లాడుతూ.. కూటమి నాయకుల సమన్వయం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. దేశానికి ప్రధాని మోడీ, రాష్ట్రానికి సీఎం చంద్రబాబు గారి దిశానిర్దేశంతో అభివృద్ధి చెందుతుందన్నారు. వి.పి.ఆర్ ఫౌండేషన్ తరపున ట్రై సైకిళ్లు అందుకున్న దివ్యాంగుల కోసం ప్రత్యేక వాహన వసతి కల్పించారు. సమావేశానికి వచ్చిన వారి కోసం ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బీజేపీ ముఖ్య నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పిల్లలకు అల్పాహారం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు అల్పాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయంతుల్లా మాట్లాడుతూ.. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు దాతలు సహకారంతో ఫౌండేషన్ సభ్యుల సహకారంతో చేయడం జరిగింది అదేవిధంగా మంగళవారం రోజున రోడ్డు ప్రక్కన నివసిస్తున్న నిరుపేద పిల్లలకు దాదాపు 50 మందికి అందించడం నాకు సంతోషాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి అవసరం ఉన్న సింహపురి సోషల్ సర్వీస్ తెలియజేయండి దాతల సహకారంతో ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యా మా భూములు సమస్యలు పరిష్కరించండి

### 21 అర్జీలు తీసుకున్న రెవెన్యూ శాఖ అధికారులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అయ్యా మా భూములు సమస్యలు పరిష్కరించండి అంటూ పొట్టెంపాడు గ్రామ రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి అధికార పార్టీ నాయకులతో పాటు సర్వే డిప్యూటీ తహసిల్దారు శ్రీనివాసులు, భూమి కొలతల శాఖ అధికారి అను రూప్, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రీసర్వేమూలంగా సమస్యలు ఎదుర్కొన్న రైతాంగం సుమారు 21 అర్జీలు అధికారులకు ఇవ్వడం జరిగింది. గడువులోగా పరిష్కారం చూపెడతామని రైతులకు రెవెన్యూ శాఖ హామీ ఇచ్చింది.



# టూ వీలర్స్ మెకానిక్స్‌కు అండగా ఉంటా : ఎమ్మెల్యే ఇంటూరి




**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు పట్టణంలోని ఇస్లాంపేట, షాదీఖానా నందు కందుకూరు బైక్‌మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెకానికల్ సంక్షేమానికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వద్దకు రావచ్చని తెలిపారు. బైక్ మెకానిక్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి బైక్ మెకానిక్ సభ్యుడు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చే వెల్ఫేర్ కార్డు తీసుకోవాలని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా దురదృష్టవశాత్తు ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే మీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే సందర్భంలో బైక్ మెకానిక్స్ సభ్యులు ఎవరికైనా ఇళ్ల స్థలం లేకుండా అర్హులైన వారికి తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు, లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత, రాష్ట్ర టూపర్ అసోసియేషన్ అధ్యక్షులు డి.ధర్మా, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నీ రాజీనామాకు మంత్రికి సంబంధం ఏంటి పర్వతరెడ్డి?



### తెలుగుయువత అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు తెలుగుయువత నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు కాకర్ల తిరుమల నాయుడు బుధవారం ఉదయం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యం సహకరించడం లేదని, రెండు పదవులకు న్యాయం చేయలేనని 2నెలల క్రితమే రెడ్‌క్రాస్‌కు రాజీనామా చేయాలని భావించానని చెబుతున్న చంద్రశేఖర్ రెడ్డి మంత్రి నారాయణను లక్ష్యంగా చేసుకోవడం పొలిటికల్ స్టంట్ మాత్రమే. రెడ్‌క్రాస్ ఎన్నికలలో మనోహర్ రెడ్డి ప్యానెల్ గెలిస్తే అడ్డగోలుగా చైర్మన్‌గా నియమితులైన చరిత్ర పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిది. రెడ్ క్రాస్ 15 కోట్ల డిపాజిట్లకు చైర్మన్ హోదాలో చంద్రశేఖర్ రెడ్డి మార్ట్‌గేజ్ చేసి 30 కోట్లు ఓడిలు తీసుకుని సంస్థను అప్పుల పాలు చేశారు. రెడ్ క్రాస్ లో జనరల్ మేనేజర్ పదవి సృష్టించి, తన అనుచరుడు భక్తవత్సల రెడ్డికి అందించి నెలకు 80వేల చొప్పున దాతల సొమ్మును దోచి పెట్టిన మాట వాస్తవం కాదా? విద్యార్థులను, తన కళాశాలల్లో బోధన సిబ్బందిని రెడ్‌క్రాస్‌లో ఓటర్లుగా మార్చి రెడ్‌క్రాస్ ఎన్నికలను చంద్రశేఖర్ రెడ్డి ప్రభావితం చేయలేదా? ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో హుటా హుటిన జిల్లా విద్యాశాఖాధికారిని ఎందుకు మార్చాల్సి వచ్చిందో చంద్రశేఖర్ రెడ్డి సమాధానం చెప్పగలరా? మీ అక్రమ ఓటు చేర్పులకు సహకరించకపోవడం కాదా? రెడ్‌క్రాస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డికి అనుకూలం అయితేనే శాశ్వత సభ్యత్వం దక్కే పరిస్థితి. ప్రతికూలం అని అనుమానం వస్తే తిరస్కరణే. ఏనాడైనా కృష్ణచైతన్య విద్యా సంస్థలను మంత్రి నారాయణ ఇబ్బంది పెట్టారా చంద్రశేఖర్ రెడ్డి? కక్షసాధింపు చర్యలకు మంత్రి నారాయణ ఆమడ దూరం. హై స్కూల్, కళాశాలల్లో ఉపాధ్యాయులను నియమించి, ఐటిఐ, సిబిఎస్ఈ సిలబస్ ను ఉచితంగా పేద పిల్లలకు అందించిన గొప్ప విద్యావేత్త మంత్రి నారాయణ. రోడ్డు మార్జిన్ పేద వ్యాపారులకు తోపుడు బండ్లు, ఆర్థిక ప్రోత్సకాలు, పేద పిల్లలకు ఉచిత విద్య, వైద్య చికిత్స భరించలేని పేద ప్రజలకు వైద్య చేయూత అందిస్తున్నారు. ఏనాడైనా ఒక్క విద్యార్థికి అయినా ఉచిత విద్య అందించావా చంద్రశేఖర్ రెడ్డి? ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిచిన నువ్వు ఒక్క ఉపాధ్యాయ సమస్య పై అయినా పోరాడావా? మంత్రి నారాయణ ఇబ్బంది పెట్టారని చెబుతున్న చంద్రశేఖర్ రెడ్డి.. ఏ ఇబ్బంది పెడితే చంద్రారెడ్డి కళాశాల, గుత్తికొండ శ్రీరాములు కళాశాల నీ పరం అయ్యాయి? చంద్రశేఖర్ రెడ్డిని సొంత పార్టీ లోనే గుర్తించే పరిస్థితి లేదు. నారాయణ స్పందించాలని ఆశించడం అత్యాశే. ఇకనైనా ఇలాంటి చౌకబారు విమర్శలు మాని హుందా గా వ్యవహరిస్తే బావుంటుంది. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నేతలు లేకిన్ రెడ్డి, ప్రవీణ్, మోపూరు సాయి కిరణ్, గాదంశెట్టి హేమంత్, రఫీ, శివారెడ్డి, నాని తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను, భవిత సెంటర్ ఆకస్మిక తనిఖీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక దళితవాడ ప్రాథమిక పాఠశాలను, భవిత సెంటర్‌ను విద్యా వనరుల కార్యాలయాన్ని బుధవారంఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డి.వెంకటసుబ్బయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిత సెంటర్ లోనే పిల్లల మానసిక, శారీరక వికాసాలు బాగున్నవని ఐఈఆర్టిలు సుభాష్ చంద్రబోస్, నందితలను అభినందించారు. ఉదయగిరి దళితవాడ పాఠశాలలోని స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులను పరిశీలిస్తూ పాఠశాలలోని హ్యాండ్ వాష్ పాయింట్స్, పరిసరాలు చాలా పరిశుభ్రంగా ఉన్నవని ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ ఉపాధ్యాయులు రామకృష్ణలను అభినందించారు. తదుపరి మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంను పరిశీలిస్తూ విద్యాశాఖకు సంబంధించిన అన్ని విషయాలలో ఉదయగిరి మండలం మొదటి స్థానంలో ఉండాలని సిఆర్ఎంటిలకు, ఎంఐఎస్, డిటిఈఓ, మండల విద్యాశాఖ అధికారి-2 శ్రీ తోట శ్రీనివాసులు లకు తెలియజేశారు. అనంతరం ఆయనను కార్యాల సిబ్బంది సన్మానించారు ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో కృష్ణపట్నం పోర్టుకు ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్‌కు ప్లాటినం కేటగిరీ కింద సేవా రంగంలో జాతీయ స్థాయి 18వ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2024ని అందుకుంది. ఈ విషయాన్ని కృష్ణపట్నం పోర్టు అధికారులు బుధవారం తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్. శశి పంజా, పర్యావరణ శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి రోష్ని సేన్‌కి అవార్డు, మెమెంటో తోపాటు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. కోల్‌కతాలోని తాజ్ బెంగాల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు హెడ్ డ్రై కార్గో ఆపరేషన్స్ మిస్టర్ విజయ్ రాథోడ్ బృందం ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ బృందాన్ని అభినందించారు. జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల సీఈఓ మాట్లాడారు. సుస్థిరత, పర్యావరణ ఆవిష్కరణ బాధ్యతాయుతమైన వ్యాపార విధానాల పట్ల అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ యొక్క నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని అన్నారు.

## యోగ నరసింహస్వామి అవతారం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని మూలాపేటలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో పగల్ పత్తు ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు స్వామి వారు యోగ నరసింహ స్వామి అవతారంలో బుధవారం దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంకు ఉభయ కర్తగా కొల్లూరు బాలాజీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ధర్మకర్తల మండలి చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధి కారి జె.శ్రీనివాస్ రావు పర్యవేక్షించారు.

# బీద మనోజ్ జన్మదిన వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కుమారుడు బిఎంఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ బీద మనోజ్ జన్మదినం సందర్భంగా అనాథలకు బిఎంఆర్ యూత్ అధ్యక్షులు గోళ్ల మురళి, టీం సభ్యులు భోజనం పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రి రావు మాట్లాడుతూ.. బీద మనోజ్ జన్మదినం సందర్భంగా అనాథలకు మంచి ఆహారాన్ని అందజేసినందుకు బిఎంఆర్ అభిమానులు గోళ్ల మురళి, టీం సభ్యులను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చందు నర్సయ్య మోహన్ బన్నీ, రాఘవ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాగంటి వెంకయ్య ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చాగంటి వెంకటేశ్వర్లు సోదరుడు చాగంటి వెంకయ్య ఉత్తర క్రియలు స్వగ్రామమైన చలంచర్ల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి హాజరయ్యారు. మొదటిగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు చలంచర్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇప్పటివరకు 40 రెవెన్యూ సదస్సులు పెట్టిన

# ఇంకా సమస్యలు వస్తూనే ఉన్నాయి..

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఇప్పటివరకు 40 రెవెన్యూ సదస్సులు పెట్టిన ఇంకా సమస్యలు వస్తూనే ఉన్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పొదల కూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాల యం ఆవరణలో "ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక" (స్పెషల్ గ్రీవెన్స్) కార్యక్రమానికి ఆయన నెల్లూరు ఆర్డీఓ నాగఅనూషతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. తాము అన్నదాతల కోసం వారి భాగస్వామ్యంతో 130 పనులకు గాను 10.75 కోట్లు ఖర్చు చేస్తే, కాకాణి కేవలం ఐదు పనులకు 30కోట్లు ఖర్చుచేసినట్లు దోచుకున్నారన్నారు. మండలంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన తహసీల్దార్లు వీర వసంతరావు, స్వాతి అనేక భూ అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వారు చేసిన భూ కుంభకోణాల వల్ల మండలంలోని అనేకమంది రైతులు బలయ్యారని, నిబంధనలకు విరుద్ధంగా మరుపూరులో ట్యాక్స్ కట్టే ధనవంతు లకు భూపట్టాలు, సూరాయపాలెం వైసీపీ నేతలు 36 ఎకరాల భూమి ఆక్రమణలు చేశారన్నారు. భూ అక్రమాలకు పాల్పడి సస్పెండ్ అయిన తహసిల్దారు ఇద్దరికీ కాకాణి అండదండలు ఉండ డంతోనే వారు అక్రమాలు చేశారన్నారు. తాను ముత్తుకూరు మండలం పైనాపురం గ్రామాన్ని దత్తత తీసుకొన్నట్లు తెలిపారు. అక్కడ గిరిజన బిడ్డలు కనీసం ఆధార్ కార్డులకు కూడా నోచుకో కపోవడం బాధాకరమన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక నేను గిరిజనుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. ఒక్క పైనాపురం పంచాయతీలో 70 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయించడంతోపాటు 80 మందికి ఆధార్ కార్డులు నమోదు చేయించాం, 17 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. 35 మందికి రేషన్ కార్డులు లేవని, 18 మంది పింఛన్ పొందలేకపోతున్నారన్నారు. 12 మంది ఉద్యోగులతో గ్రామంలోనే సచివాలయం ఉండటంతో పాటు మండల స్థాయిలో అధికా రులు ఉన్నా పేదల కనీస అవసరాలు తీర్చలేకపోడం సరికాదన్నారు. జిల్లా స్థాయిలో గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తాను ఇటీవలే సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి, చాలా సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి జరుగుతున్నా, పేదలకు న్యాయం జరుగుతున్న ఓర్వలేని ప్రేమ, జాలి, కరుణ లేని కాకాణిది అసలు ఏ రక్తమో! రక్త పరీక్ష చేయించాలన్నారు. ఈ ప్రత్యేక విజ్ఞప్తుల దినంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు అన్నిటిని త్వరితగతన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివ బాలకృష్ణయ్య, ఎంపీడీవో నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు,బొద్దులూరు. మల్లిఖార్జున్ నాయుడు, రైతు సంఘం నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు, అనీల్ కుమార్, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ఆదాల సుగుణమ్మ పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్ల క్యాలెండర్ ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేల ఉద్యోగ సంఘ నాయకులు నెల్లూరు జిల్లా శాఖ వారు బుధవారం 20205 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధికారి సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం రీ సర్వేలో కావాల్సిన లాప్టాప్, స్టేషనరీ, ట్రావెల్ రోవర్లు వంటి సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సమస్యలను త్వరలో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్. అంకయ్య, జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మీనంద, సాంస్కృతిక, ఆటల సెక్రటరీ షేక్. మున్నూర్, ఈసీ మెంబర్ ఎస్.గోపాలకృష్ణ, డివిఎస్ఎల్వో సభ్యులు, గ్రామ సర్వేలు పాల్గొన్నారు.

## జోనల్‌స్థాయి క్రికెట్‌పోటీలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీ కాలేజిలో బుధవారం విక్రమిసింహపురి విశ్వవిద్యాలయ అంతర్ కళా శాలల జోనల్‌స్థాయి క్రికెట్ పోటీలను కాలేజి ప్రిన్సిపాల్ జి.వరకుమారి, విశ్వవిద్యాలయ పరిశీలకులు డాక్టర్ ఏ.ప్రవీణ్‌కుమార్, కాలేజి పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ వరకుమారి మాట్లాడుతూ ఆటలు, క్రీడలు విద్యార్థులకు, యువతకు బహుళ ప్రయోజనకరమన్నారు. దేహదారుఢ్యాన్ని, మానసిక ప్రశాంత తను, క్రమశిక్షణను, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. కాగా తొలిరోజు జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆత్మకూరు ఏఎస్ఆర్ కాలేజి జట్టుపై ఉదయగిరి ఎంఆర్ఆర్ కాలేజి జట్టు విజయం సాధించగా ఆత్మకూరు ఎస్.వి.డిగ్రీకాలేజి జట్టుపై డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి జట్టు విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. గురువారం ఉదయగిరి ఎంఆర్ఆర్ డిగ్రీకాలేజి జట్టు, ఆత్మకూరు ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి జట్టుల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగనుందని పి.డి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.శ్రీనివాసులురెడ్డి, రమణయ్య, మధుసూధన్‌రెడ్డి, అంకమ్మ, వెంగళరావు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ని కలిసిన ఎంపీపీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** విజయవాడలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యా లయంలో మాజీ ముఖ్య మంత్రి, రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో జరిగిన నెల్లూరు జిల్లా నేతల సమా వేశంలో చేజర్ల వైఎస్సార్సీపీ మండల కన్వీనర్, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆయనను మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌కి తూమాటి విజయభాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందచేశారు ఆప్యాయంగా మాట్లాడారు. చేజర్ల మండల జడ్పిటిసి పీర్ల పార్థసారథి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీ తిరుపతి నాయుడు, పాల్గొన్నారు.

# అనధికార లేవుట్స్ విషయంలో తగ్గేదేలే

- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి..
- మంత్రిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి లేదు..
- ప్రభుత్వ స్థలాలలో లేఔట్స్ వేసి నిరుపేదలకు తక్కువకే ప్లాట్లు ఇస్తాం..

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అనధికార లేఔట్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, ఇప్పటికే అనధికార లేఔట్లను గుర్తించి.. చర్యలకు ఆదేశించినట్లు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. 8 నియోజక వర్గా ల్లోని 38 మండలాలలో 265 అనధికార లేఔట్‌లను గుర్తించామని ఆయన స్పష్టం చేశారు. వాటిని డెమోలిష్ చేసేందుకు ఇప్పటికే ఎన్ఫోర్స్మెంట్ బృందా లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో వైసిపి చోటా మోటా నేతల సహకారంతో ఇబ్బడి ముబ్బడిగా లేవుట్లను ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ సూచనల మేరకు.. వాటిపై ఉక్కు పాదం మోపుతున్నట్లు వెల్లడించారు. ఆటోనగర్లోని నుడా కార్యాల యంలో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. నుడా అనుమతులు లేకుండా అనధికారంగా లేఔట్ లు వేయాలంటేనే భయపడేలా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలోనే నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని బెస్ట్‌గా తీర్చిదిద్దేందుకు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిం దన్నారు. నుడాకు ఆర్థిక వనరులు సమకూర్చడంతో పాటు.. ప్రజలకు అన్ని అనుమతులతో కూడిన ఫ్లాట్లు ఉండేలా చూస్తున్నామన్నారు. నుడాలో అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులు ఉన్నారని, వారి సహకారంతో మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు కోటంరెడ్డి అన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఔట్లు వేసిన వారిపై కఠిన చర్యలతో పాటు భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. నుడా అనుమతులను సులభతరం చేశామని, ఎవరు అనధికారికంగా లేఔట్లు వెయ్యొద్దన్నారు.

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్..

మంత్రి పొంగూరు నారాయణపై రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ఎమ్మెల్సీగా ఉన్న పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఆకాశం మీద ఉమ్మేస్తే తిరిగి వారి ముఖానే పడుతుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. నెల్లూరు నగరాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి నారాయణపై విమర్శలు చేస్తే ప్రజలు అసహ్యించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్‌క్రాస్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని కోటంరెడ్డి మీడియాకు తెలిపారు. పర్వత్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్థాయికి మించి మాట్లాడుతున్నారని విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఆయన నోరు అదుపులో పెట్టుకోకపోతే



చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

### ఎంఐజి లేఔట్స్ అభివృద్ధి..

ప్రభుత్వ స్థలాన్ని తీసుకొని దాన్ని పూర్తిగా డెవలప్ చేసి ఎంఐజి లేఔట్స్ రూపంలో నిరుపేద మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే ఫ్లాట్లు విక్రయించేందుకు శ్రీకారం చుడుతున్నట్లు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో ఎంఐజి లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పిం చకపోవడంతో.. ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిచేసి.. మౌలిక వస తులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, నుడా అధికారులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా ముగ్గుల పోటీలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత విచ్చేసి, పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు మాట్లాడుతూ.. "సంక్రాంతి పండుగ మన సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక. ముగ్గుల పోటీలు మన సంస్కృతిని గుర్తుచేస్తూ, విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయి. ఈ తరహా కార్యక్రమాలు సమాజంలో సాంస్కృతిక అవగాహనను పెంచడంతో పాటు యువతలో ఉత్సాహాన్ని నింపుతాయి అని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, "ఈ కార్యక్రమం ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది" అని అభిప్రాయపడ్డారు. ఆయన పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. "ముగ్గులు మహిళా శక్తి, సృజనాత్మకతకు చిహ్నం. యువత ఈ సంప్రదాయాలను ఆచరిస్తూ మన సంస్కృతిని సమాజానికి అందించగలిగితే, అది గొప్ప విషయమవుతుంది," అని అభిప్రాయపడ్డారు.



ఈ పోటీలు విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థుల సాంస్కృతిక అవగాహనకు, సమైక్య భావనకు నిదర్శనంగా నిలిచాయి. సంక్రాంతి పండుగ ఉత్సవాలు విశ్వవిద్యాలయాన్ని ఆనందోత్సాహాలతో నింపాయి. కార్యక్రమానికి జడ్జిలుగా డాక్టర్ సుజాత, డాక్టర్ మేరీ సందీప్, డాక్టర్ టి.విమల, డాక్టర్ సుచరిత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బివి సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసమే కిశోరి వికాసం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జలదంకి ప్రధానోపాధ్యాయులు మల్యాద్రి మాట్లాడుతూ.. యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహం జరిగితే ఆ మహిళకు 40 సంవత్సరాలు వచ్చేసరికి అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు. దేశం అంతటా కూడా 56శాతం మహిళలు రక్తహీనత సమస్యల వల్ల బాధపడుతున్నారని వారు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఈ పోషకాహారం వల్ల తల్లితోపాటు గర్భంలో ఉన్న బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా 10 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాలలోపు పిల్లలకు హెచ్‌పివి వ్యాక్సిన్ తప్పనిసరిగా వాడాలని ఈ వ్యాక్సిన్ వల్ల గర్భాశయంలోని 18 రకాల వ్యాధులను నివారించడమే గర్భాశయంలో వచ్చే సమస్యలను అరికట్టవచ్చునని ఆయన తెలిపారు. ఈ వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉందని ఒక్క వ్యాక్సిన్ 4వేల రూపాయలు ఉంటుందని ఇది సంవత్సరానికి రెండు సార్లు తప్పనిసరిగా వాడాలని ఆయన తెలిపారు. భారతదేశంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఇప్పుడు వస్తున్న సీరియల్స్, సినిమాలలో విల్లన్లుగా ఎక్కువ శాతం మహిళలే నటిస్తున్నారని ప్రతి ఒక్కరూ అదే చైతన్యవంతులుగా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి, చింతలపాలెం ప్రధానోపాధ్యాయులు మాధవిలత, మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమావతి, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జోక్యంతో ఆగిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల తరలింపు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట, గండవరం ప్రాంత వాసులు విద్యుత్ బిల్లులు చెల్లించాలంటే కోవూరు వెళ్లాల్సిన అవసరం తప్పింది. ఇందుకూరు పేట, గండవరం గ్రామాలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను కోవూరు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో విలీనం చేయాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జోక్యంతో రద్దయింది. ఇందుకూరుపేట, గండవరంలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల విలీనం ఆపాలని ఆ ప్రాంత ప్రజానీకం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ని కలిసి ఇందుకూరుపేటలో, గండవరం గ్రామాలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు కోవూరుకు తరలిస్తే ఆ ప్రాంత రైతులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభ్యర్థనకు స్పందించిన విద్యుత్ శాఖా మంత్రి విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు విలీనం ఆపాలని శాఖా పర ఆదేశాలిచ్చారు. విషయం తెలుసుకున్న ఆ ప్రాంత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విలీనాన్ని రద్దు చేస్తూ ఇందుకూరుపేట, గండవరంలలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు యధాతధంగా కొనసాగేలా కృషి చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బకాయిలను వెంటనే చెల్లించాలి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో మొగల్లూరు, మరుపూరు, పొదలకూరు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో బిటిఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా బిటిఏ రాష్ట్ర కార్యదర్శిఉట్ల రాఘు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బకాయిలు రాకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, వారి ఇబ్బందులను అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని కోరారు. అలాగే యాప్ ల భారం కూడా తగ్గించాలని కోరారు. మండల అధ్యక్షులు కలువాయి శీనయ్య (బీటీఏ శీనయ్య) మాట్లాడుతూ.. మండలంలో బిటిఏ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కాబట్టి సభ్యత నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిటిఏను సాదరంగా ఆహ్వానిస్తున్నారని సంతోషం వ్యక్తం




చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలువాయి శీనయ్య హజరత్, మండల గౌరవ అధ్యక్షులు గౌస్ బాషా, అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చక్రపాణి, కార్యదర్శి మహేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిని సందర్శించిన చింతం రెడ్డి దంపతులు



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మారంరెడ్డి పల్లి అమలగిరి మాతా చర్చిని బుధవారం నాడు మండల ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పద్మావతి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఫాదర్ సూరె డేవిడ్ కోరిక మేరకు అమలగిరి మాత చర్చికి విద్యుత్ అలంకరణ సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఎల్లవేళలా మారం రెడ్డి పల్లి ప్రజలకు ఆ ప్రభువు మరియమ్మ దీవెనలు ఉండాలని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అడిగిన వెంటనే చర్చికి విద్యుత్ సామాగ్రిని సమకూర్చిన చింతమిరెడ్డి దంపతులకు ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సూర్య డేవిడ్ మంకెన మధు, అల్లేన్, కెవిన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ని కలిసిన చెవిరెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో తాడేపల్లి నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా నెల్లూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందుబాటులో ఉండి వారి సమస్యల కోసం పోరాడతానని తెలిపారు.

## తాడేపల్లి సమావేశానికి ఎంపీపీ గండవరం హాజరు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన సమావేశానికి మాజీమంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సారధ్యంలో మండల ఎంపీపీ గండవరం సుగుణ అక్కడ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభినందించినారు. ఈ నేపథ్యంలో మాజీ సీఎంకు ఎంపీపీ పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ కోసం కష్టపడండి అని పార్టీ అండగా ఉంటుందని ఎంపీపీకి మాజీ సీఎం సూచించారు. దీంతో ఆయనకు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపినారు.

## సహకార శాఖ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సహకార శాఖ 2025 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం 8వ తేదీ కలెక్టర్ ఛాంబర్ నందు ఆవిష్కరించారు. జిల్లా సహకార శాఖ అధికారి బి.గురప్ప కలెక్టర్ వారికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరుగుచున్న కంప్యూటీకరన, ఎరువుల పంపిణీ ఇతర అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. డిసిఒ గుర్రప్ప మాట్లాడుతూ.. జిల్లా నందు సహకార శాఖ పనితీరు రు పై కలెక్టర్ గారు సంతృప్తి వ్యక్తం చేసినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి బి.గురప్ప డిసిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ పోలేరమ్మ తల్లి జాతర

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలో శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మంగళవారం రాత్రి కన్నుల పండగ జరిగినది. కావలి ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సర్వేపల్లి కొవ్వూరు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పలువురు ప్రముఖులు ఈ కార్య క్రమంలో పాల్గొని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్న అతిథులకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ అల్లూరులో ఎంతో మహిమగల తల్లి శక్తి స్వరూపిణి శ్రీ పోలే రమ్మ తల్లిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం, మహాద్భుతం,రాష్ట్ర ప్రజలందరిపై రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పోలేరమ్మ తల్లి దీవెనలు పుష్కలంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఎటువంటి అరి ష్టాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ, సంతోషాలు




సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అత్యంత మహిమగల శ్రీ పోలేరమ్మ తల్లిని మనసారా ప్రార్థించామని తెలిపారు. కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అలాగే ఈ సంక్రాంతిని రైతులు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. అల్లూరు అల్లుడుగా అల్లూరు ప్రజలు నాపై చూపుతున్న అభిమానం ఎనలేనిదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సహకార సంఘాలు చట్టప్రకారం నిర్వహించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాలు చట్టం 1995 ననుసరించి రిజిస్టర్ కాబడిన మహిళా పొదుపు సహకార సంఘాల చట్టం, సంఘ నియమావళిని అనుసరించి నిర్వహించు కొనేవలెనని సహకార శాఖ అధికారి బి.గురప్ప నెల్లూరు జిల్లా, వారు బుధవారం తెలియజేశారు. సంఘం నిర్వహణపై డిసిఓ గురప్ప శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు అనంత బొట్లు కండ్రిగ సంఘ బంధం, మ్యాక్సీ సహకార సంఘం బోగోలు మండలం సభ్యులు హాజరైనారు. డిసిఓ గుర్రప్ప మాట్లాడుతూ.. సభ్యుల అర్హత పాలకవర్గ మహాజన సభ సమావేశాలు, సంఘ రికార్డులు నిర్వహణ, ఆడిటింగ్ సంఘము ఎన్నికల గురించి వివరించారు. సహకార సంఘము తరపున గ్రామంలో సభ్య మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రూపు తరపున జీవనోపాదుల పెంపుదల కార్యక్రమంలో చేపట్టవలసిందిగా సూచించినారు. అనంతరం సంఘ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ సంఘ నియమావళి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఒ కార్యాలయ సిబ్బంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి చేసే విధంగా..

# రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి : డీవీఎంసీ మాజీ సభ్యులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం పరిధిలో ఎస్సీ జనాభా ఎక్కువ శాతం ఉండడం విశేషమని వారిని దృష్టిలో ఉంచుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ హాస్టల్స్ 12 ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులలో 4 ఎస్సి హాస్టల్స్ మూతబడ్డ వాటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని బుధవారం సాంఘిక సంక్షేమ శాఖ ఉదయగిరి డివిజన్ ఏ.ఎస్.డబ్ల్యూ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, శేషం సుదర్శన్. ఈ మేరకు కొప్పాల రఘు మాట్లాడుతూ.. ఉదయగిరి డివిజన్ పరిధిలో సాంఘిక సంక్షేమ ఎస్సి వసతి గృహాలు 12 ఉండగా ప్రస్తుతం నాలుగు వసతి గృహాలు మూతపడ్డాయి. ఉదయగిరి ప్రాంతం అంటేనే మెట్ట ప్రాంతంగా ఉన్నప్పటికీ ఇక్కడ ఉన్న ఎస్సీ ప్రజలు అనేక రాష్ట్రాలకు వలస వెళ్లి వారి పిల్లలను కూడా ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చి దిద్దడంలో ప్రభుత్వం వారు చొరవ తీసుకొని వసతి గృహాలను పెంచి



మెరుగైన సౌకర్యాలు కల్పించి ఎస్సీ, ఇతర పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉదయగిరి తాసిల్దార్ శ్రీమతి సుభద్ర వారిని కలిసి మండల పరిధిలో ఎస్సీ, ఎస్టీ వాడలో పౌర హక్కుల దినోత్సవం గ్రామసభలు ఏర్పాటు చేయాలని శేషం సుదర్శన్ తెలిపారు.

# ఆక్యుపెన్సి పత్రం పరిశీలించాకే ఇతర అనుమతులు ఇవ్వండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతుల మేరకే భవన నిర్మాణాలు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పర్యవేక్షించాలని, ఆక్యూపెన్సి సర్టిఫికెట్ ను పరిశీలించాకే ఇతర విభాగాలు అనుమతులు మంజూరు చేయాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. జిల్లా వైద్య శాఖ అధికారి, విద్యుత్, ఫైర్, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ ఛాంబర్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సూచించిన నిర్మాణ నిబంధనల మేరకు, అనుమతించిన వరకు మాత్రమే ఎలాంటి నిర్మాణాలైనా చేపట్టాలని సూచించారు. నగరపాలక సంస్థ భవన నిర్మాణ అనుమతులు, ప్రధానంగా ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లేకుండా వ్యాపార వాణిజ్య వ్యవహారాలకై నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను వినియోగించకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. ఆక్యుపెన్సి సర్టిఫికెట్ పరిశీలించిన తర్వాత మాత్రమే ఫైర్, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాలు వారి అనుమతులను మంజూరు చేయాలని సూచించారు. ప్రధానంగా ఆసుపత్రులు, కళాశాలలు పార్కింగ్‌కు స్థలాలను కేటాయించకుండా ఫైర్ సేఫ్టీ అంశాలను నిర్లక్ష్యం చేస్తూ నిర్మాణాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. వాణిజ్య భవనాలు, కళాశాలలు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సుజాత, నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఎస్.ఈ రామ్మోహన్ రావు, విద్యుత్ విభాగం ఈ.ఈ శ్రీధర్, ఫైర్ డిపార్ట్మెంట్ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ డిసిపి పద్మజ, అధికారులు ప్రకాష్, వేణు పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృ సారించాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు సూచించారు. బుధ వారం మండలంలోని గడ్డంవారిపల్లి, కృష్ణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని సబ్జెక్టులను రివ్యూ చేస్తూ వెనుకబడిన విద్యార్థులకు ఇస్తున్న అదనపు కృత్యాలను పరిశీలిం చారు. మోడల్ పేపర్సను ప్రాక్టీస్ చేయించాలన్నారు. నూరు శాతం ఫలి తాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మాలకొండయ్య, శివరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు వైకుంఠ ఉత్తర ద్వార దర్శన వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సుద్దబావివీధిలో వెలసి ఉన్న శ్రీసీతారాముల ఆలయంనందు శుక్రవారం వైకుంఠ ఉత్తర ద్వార దర్శన వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించి సకల పాప కర్మలను హరించే ఆ దేవదేవుని కరుణకటాక్షములను పొంది మీ జీవితాలను ఆనందమయం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## పారిశుధ్యకార్మికులకు వస్త్రాలు పంపిణీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నెల్లూరు 29వ డివిజన్ వెంకట రెడ్డి నగర్‌కు చెందిన నీలిశెట్టి లక్ష్మణ్ రావు స్థానికంగా పనిచేసే పారిశుధ్య కార్మికుల బుధవారం చీరలు ఫ్యాంట్ షార్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్ మాట్లాడుతూ.. మన సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమైన సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని ఇందులో భాగంగా మిత్రుడు లక్ష్మణరావు ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు.

## ఏపీలో సంక్రాంతి బస్సుల్లో 10శాతం రాయితీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి రద్దీ దృష్ట్యా 7200 స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించింది. రేపటి నుంచి 13 వరకు 3900 స్పెషల్ బస్సులు, హైదరాబాద్ నుంచి 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375 బస్సులు, తిరుగు ప్రయాణాల కోసం 3200 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపింది. ఈ బస్సుల్లో ఎలాంటి అద నపు ఛార్జీలు వసూలు చేయడం లేదని పేర్కొంది. రానూపోనూ టికెట్లు ఒకేసారి బుక్ చేసుకుంటే 10శాతం రాయితీగా ఇస్తామని వెల్లడించింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణ శివారు ప్రాంతంలోని గండిపాళెం మార్గంలో గల పెట్రోల్ బంకు వద్ద గేదె అడ్డురావడంతో మోటార్ బై క్ అదుపుతప్పి బోల్తాపడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళ వారం రాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు.. సీతారామపురం మండ లం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి డేవిడ్ స్థానిక ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో వంటమాస్టర్‌గా పని చేస్తున్నాడు. పని ముగించు కొని స్వగ్రామానికి వెళుతుండగా పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డుకు అడ్డంగా గేదె రావడంతో తప్పించబోయి మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

## చేజర్ల ఎస్ఐకి శుభాకాంక్షలు : జీవీఎస్



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల సబ్ ఇన్స్‌ఫెక్టర్ జె.తిరుమల రావుకు ఆత్మకూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోతం వెంకటసుబ్బయ్య యాదవ్ బుధవారం సాయంత్రం శు భాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐని కలిసి నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆయన కంపెనీ పరివర్ష ఇంజనీర్స్ డైరీ, స్వీట్లను ఎస్ఐకి అందజేశారు.

# ప్రజా ప్రతినిధులు అధికారుల మధ్య సమన్వయం అవసరం

- రైతులకు యూరియా కొరత రాకుండా చూడండి
- రోడ్ల పై గుంతలు పూడ్చడంలో నాణ్యత ప్రమాణాలు పాటించండి
- ఇళ్ల కేటాయింపులలో గతంలో జరిగిన పొరపాట్లు సరిచేయండి
- బిల్లులు చేసుకొని ఇళ్ళు కట్టని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి
- రైతులకు అత్యవసరమైతే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడిక తీయండి
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** పార్టీలు వేరైనా ప్రజలచే ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని స్థానిక అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, రెవెన్యూ, మరియు హౌసింగ్ తదితర శాఖల అధికారులు మండల పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. సహకార సొసైటీల ద్వారా చేసే యూరియా పంపిణీలో రైతుల పట్ల ఎటువంటి వివక్షచూపవద్దని వ్యవసాయ అధికారులకు సూచించారు. గ్రామాలలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. రోడ్లపై గుంతలు పూడ్చడంలో జరుగుతున్న జాప్యం పై పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నించారు. సకాలంలో రోడ్ల ప్యాచ్ వర్కులు పూర్తి చేసి సంక్రాంతి లోపు రోడ్ల పై గుంతలు పూడ్చాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. మండల పరిధిలో రోడ్ల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపి వున్నామని నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి పని చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత ఐదేళ్లలో స్తంభించిన గ్రామాభివృద్ధి ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలతో గ్రామాలు అభివృద్ధి పనులు జరుతున్నాయన్నారు. భూ ఆక్రమణల ఫిర్యాదులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పక్కా గృహాల కేటాయింపులో గతంలో జరిగిన పొరపాట్లు సరిదిద్ది అర్హులైన పేదలకు ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండానే బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. రైతులకు అత్యవసరం అయితే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడిక తీయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. అనంతరం వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజలకు సకాలంలో సేవలు అందివ్వని అధికారులను తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆవుల శ్రీనివాసులు, ఎంపిడిఓ నగేష్ కుమారి, తహసీల్దార్ చంద్రశేఖర్ తో పాటు మండల పరిధిలోని ఎంపిపిలు, సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్‌కు ఘన నివాళి.. :** విడవలూరు మండల టిడిపి అధ్యక్షుడు చెముకుల శ్రీనివాసులు నివాస గృహం వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు చెముకుల శ్రీనివాసుల ఇంట్లో స్థానిక నాయకులతో మహిళలతో సమీక్ష నిర్వహించారు.

నేటి దినపత్రిక సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## ముక్కోటి ఏకాదశికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో రాధాకృష్ణ ఆలయం మాజీ చైర్మన్ మాలద్రి కార్యక్రమానికి ఆహ్వానించారు.

# రెడ్‌క్రాస్ సభ్యులు నిబంధనల ప్రకారం పని చేయాలి



**రాజకీయ పార్టీలో ఉన్నవారు స్వచ్ఛందంగా వైదొలగండి**
**ఇప్పటికే అనేక మందిపై ఫిర్యాదులు వచ్చాయి**
**కోరంతో నూతన చైర్మన్‌ను ఎన్నుకోవాలి : కలెక్టర్ ఆనంద్**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఐఆర్‌సీఎస్ నిబంధనల ప్రకారం పని చెయ్యాలని జిల్లా కలెక్టర్, మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఒ.ఆనంద్ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మేనేజింగ్ కమిటీ సభ్యులు తటస్థంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అలా కాకుండా కొంత మంది రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు స్టేట్ కమిటీ నుండి లేఖలు వచ్చాయన్నారు.కనుక నిబంధనలు ఉల్లంఘించ వద్దని కోరారు. రెడ్‌క్రాస్ సొసైటీలో ఉన్నంతవరకు ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని చెప్పారు. ఇప్పటికే కొంతమంది సభ్యులపై ఆధారాలతో ఫిర్యాదులు అందాయన్నారు. వారందరూ మేనేజింగ్ కమిటీ నుండి స్వచ్ఛందంగా వైదొలగాలని సూచించారు. మిగిలిన సభ్యులు కూడా ఎలాంటి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న వద్దన్నారు. పార్టీలో ఉంటే సొసైటీ కార్యకలాపాలు సక్రమంగా నడపలేరన్నారు. మిగిలిన సభ్యులు ఒకరిని చైర్మన్‌గా ఎంపిక చేసి కోవచ్చాన్నారు. కోరం లేకపోతే రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందన్నారు. మా వద్ద ఆధారాల మేరకు ఫిర్యాదులున్న వారికి నోటీసులు జారీ చేస్తామని, వారు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొనకపోతే 24 గంటల్లోగా వివరణ ఇస్తే పరిశీలన చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులను కలవడంలో ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఎలాంటి కుల, మత, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ప్రజలకు సేవాకార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో జె.ఉదయభాస్కర్‌రావు, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ సమావేశానికి హాజరైన జడ్పీటీసీ




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు సమావేశానికి ఏఎస్ పేట మండలం నుండి వైఎస్ఆర్సిపి మండల నాయకులు హాజరయ్యారు. బుధవారం తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సారథ్యంలో అనుమసముద్రంపేట మండలం నుండి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, వైసిపి మండల నాయకులు పులిమి వెంకట రమేష్ రెడ్డి,మండలంలోని పలువురునాయకులు,కార్యక్రమానికి తరలివెళ్లి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏఎస్ పేట మండలం జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మను ఎంతో ఆప్యాయంగా పలకరించారు.

## జేబీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎవరు భారతి డిగ్రీ కళాశాలలో విద్యార్థునులకు బుధవారం ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించారు. పది టీమ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ.. రంగవల్లులు అనేవి మన తెలుగు సాంస్కృతి వారసత్వనికి చిహ్నాలని వాటిని మనం కొనసాగించాలని విద్యార్థులకు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థునులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను దొడ్ల లక్ష్మి కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముగ్గుల యొక్క ప్రాముఖ్యతను సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థు నులను కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మల్యాద్రి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.